నిరుపయోగంగా కంపోస్టు షెడ్లు

- గ్రామాల్లో రోడ్లపైనే చెత్తాచెదారం
- మందు బాబులకు అడ్డాగా మారిన షెడ్లు
- రూ. లక్షలు వెచ్చించినా నెరవేరని లక్ష్యం



నెహ్రూనగర్ జీపీలో నిరుపయోగంగా ఉన్న కంపోస్టు షెడ్డు



వర్ని: గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపర్చడంతో పాటు, గ్రామ పంచాయతీకి అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కంపోస్టు షెడ్లను నిర్మించింది. అయితే వీటి నిర్వహణ గాలికి వదిలేయడంతో రూ. లక్షలు వెచ్చించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. ఆశించిన లక్ష్యం నెరవేరక మందుబాబులకు అడ్డాలుగా మారాయి. అధికారుల నిర్లక్ష్యమా, సిబ్బంది కొరతన అర్థం కాక వర్మి కంపోస్టు షెడ్లు వృథాగా ఉంటున్నాయి. గత ఐదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రతి జీపీలో రూ. రెండు లక్షలతో వర్మి కంపోస్టు షెడ్లను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మాణం చేపట్టింది. నిర్మాణం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఉమ్మడి వర్ని మండలంలోని చందూర్, మోస్రా, వర్ని మండలాల్లో ఏ ఒక్క జీపీలో కూడా తడి, పొడి చెత్తను వేరు చేసి వర్మి కంపోస్టును తయారు చేయలేదు. కంపోస్టు షెడ్ల ముందే గ్రామంలో సేకరించిన చెత్తను డంపు చేసి కాల్చి వేస్తున్నారే తప్ప ఎరువుల తయారీకి ఏర్పాటు చేసిన షెడ్లలో కంపోస్ట్ చేయలేకపోతున్నారు. తగిన సిబ్బంది లేరని ఉన్న పనులు చేయడానికి సమయం సరిపోవడం లేదని కొత్తగా వీటిని ఎక్కడ పెట్టుకోవాలని కొందరు పంచాయతీ కార్యదర్శులు అంటున్నారు. షెడ్ల నిర్వహణ విషయంలో మండల, జిల్లా స్థాయి అధికారులు సైతం శ్రద్ధ చూపించకపోవడం శోచనీయం. కనీసం ఏడాదిలో ఒక్కసారైనా వాటి నిర్వహణ ఎలా ఉందో కూడా అధికారులు పర్యవేక్షణ చేయడం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి కంపోస్టు షెడ్ల నిర్వహణపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉపయోగంలోకి తీసుకొస్తాం

గత ఐదేళ్ల క్రితం జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామంలో రూ. 2 లక్షల వ్యయంతో వర్మి కంపోస్ట్ షెడ్లను నిర్మించాం. స్థానిక అవసరాలను బట్టి కంపోస్టును తయారు చేస్తున్నారు. అక్కడక్కడ షెడ్లు నిరుపయోగంగా ఉన్న మాట వాస్తవమే. అన్ని పంచాయతీల్లో ఉపయోగంలోకి తీసుకొచ్చేందుకు ఆదేశాలు జారీ చేస్తాం.

– వెంకటేశ్వర్, ఎంపీడీవో, వర్ని

క్లుప్తంగా

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



ఆర్మూర్: చిన్నతనం నుంచే పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండడంతో పాటు పాటించాలని ఆర్మూర్ మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్ సూచించారు. పట్టణంలోని జిరాయత్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తడి, పొడి చెత్త, హానికర చెత్త, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ గురించి అవగాహన కల్పించారు. సదస్సులో మున్సిపల్ పర్యావరణ ఇంజినీర్ పూర్ణమాళి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రం ప్రారంభం



రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో సత్య మార్గం సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం పేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కో–ఆర్డినేటర్ కొత్తపల్లి రమేశ్ మాట్లాడుతూ.. మహిళలకు 40 రోజుల పాటు టైలరింగ్‌లో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రైనర్ లక్ష్మీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమి పూజ



పెర్కిట్: ఆర్మూర్ మండలం చేపూర్‌తో పాటు హరిపూర్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు నిజాంసాగర్ ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ యాల్ల సాయారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మండల అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. రెండు గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీల నిర్మాణానికి రూ. 16 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో దాసరి శ్రీకాంత్, ఇందూర్ సాయన్న, కుస్తాపురం గంగారెడ్డి, జన్నెపల్లి గంగాధర్, కటికె శ్రీనివాస్, సారంగి శాంతి కుమార్, వినోద్, ఆరె రాజు, సాయన్న, సొక్కం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పెర్కిట్: ప్రజలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తీర్ణ అధికారి రవి సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం కుండీల్లో నిలువ ఉన్న నీటిని తొలగించి శుభ్రం చేయించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల, ఆశా కార్యకర్తలు మమత, నవ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లె గంగారెడ్డికి సన్మానం

బాల్కొండ: మండలంలోని చిట్టాపూర్ గ్రామ రైతులు శుక్రవారం గ్రామానికి వచ్చిన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లెగంగారెడ్డిని ఘనంగా సన్మానించారు. గ్రామంలోని సాయి బాబా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. పసుపు రైతుల సంక్షేమం కోసమే కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డును ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు.

ఆలయానికి అలారం వితరణ

బాల్కొండ: మండల కేంద్రంలోని నిమిషాంబ దేవి ఆలయానికి అమ్మవారి శ్లోకాలు చెప్పే అలారాన్ని కుందారపు శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. దీంతో ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నర్సింగ్‌రావు, గంగాధర్, వరుణ్, రవి, కిరణ్, జగన్ పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

బోధన్ టౌన్: బోధన్ పట్టణానికి చెందిన అజయ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో బాధితుడికి ఐ లవ్ శక్కర్‌నగర్ ఫౌండర్ నాగేంద్ర రూ. 10వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందజేశారు. అదేవిధంగా పట్టణంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో నాగేంద్ర అందించిన ఆర్థికసాయంతో చర్చి కమిటీ సభ్యులు బోరు బావిని వేయించారు. కార్యక్రమంలో ప్రభావతి, ప్రభాకర్, శామ్యూల్, చరణ్, జ్యోతిరాజ్, కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి గొప్పది


ధ్వజ స్తంభానికి పూజలు చేస్తున్న హంపీ పీఠాధిపతి

- హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి


ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

నందిపేట్: భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని, ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని హంపీ పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి అన్నారు. నందిపేట మండలంలోని సీహెచ్ కొండూర్ గ్రామంలో చౌడేశ్వరీ దేవి ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతన ఆలయాలను నిర్మించారు. ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు శుక్రవారం హంపీ పీఠాధిపంతి విద్యారణ్య భారతి స్వామి, శ్రీ కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహరాజ్ సమక్షంలో జరిగాయి. యోగలింగేశ్వర సమేత చంద్ర గంటాదేవి ప్రసన్న, శివ పంచయతన, ఆంజనేయ స్వామి నవగ్రహ విగ్రహాలతో పాటు ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు. అనంతరం శత చండీయాగ కుంబాభిషేక మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా హంపీ పీఠాధిపతి మాట్లాడుతూ.. ప్రజలు భక్తి మార్గాన్ని అలవర్చుకోవాలని సూచించారు. గోమాత ప్రాముఖ్యతను వివరించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ దేవిదాస్‌గౌడ్, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ దాత్రిక రాజు, ఆలయ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన ఆరెపల్లి ఆనంద్‌కు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో జక్క రాజేశ్వర్, ఎట్టం మహేశ్, జక్క గంగాధర్, రాజ్‌కుమార్, లింగన్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో..



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్‌కు చెందిన రెంజెర్ల భారతి, ఆకుల సునీత, పూజారి లక్ష్మిలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొమ్ముల రవీందర్‌రెడ్డి, సుంకరి విజయ్‌కుమార్, అవారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రుద్రూర్: పోతంగల్ మండలం కారేగాం గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పోతంగల్ హెల్త్ ప్లస్ ఫార్మసీ, కోటగిరి సంజీవని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు ఇంతియాజ్‌బేగం, హెల్త్ ఫార్మసీ నిర్వాహకులు రవి, జీపీ కార్యదర్శి క్యాకప్ప, ఆస్పత్రి ఆర్గనైజర్స్ మధు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ మహాధర్నాకు తరలిన దివ్యాంగులు


మహాధర్నాకు వెళ్తున్న నాయకులు, దివ్యాంగులు

బోధన్: దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నేతృత్వంలో ఈ నెల 10న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా తలపెట్టారు. శుక్రవారం ఈ మహాధర్నాకు బోధన్ డివిజన్ నుంచి ఆ వేదిక నాయకులు, దివ్యాంగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు అందిస్తున్న నెలసరి ఫించన్‌లో కేంద్ర ప్రభుత్వం వాటాను రూ. 300 నుంచి రూ. 5 వేలకు పెంచాలని, ఉపాధి హామీ పథకంలో దివ్యాంగులకు ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ఇతర డిమాండ్ల సాధనకు మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహాధర్నాకు తరలిన వారిలో గంపల శంకర్, రాంపటేల్, నాగ్‌నాథ్ పటేల్, ఎల్లయ్య, సాయిలు, సాయినాథ్, జగన్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నవీపేట/ బోధన్‌రూరల్: నవీపేటతో పాటు మండలంలోని జన్నేపల్లి, యంచ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఏ ప్రశాంత్ రెడ్డి శుక్రవారం తెలిపారు. సబ్‌స్టేషన్లలో మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విషయాన్ని రైతులు, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు. బోధన్, హున్సా, పెంటాకుర్దు సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్ ఏఈలు నాయిని కృష్ణ, కళ్యాణ్ తెలిపారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని అన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి

ఆర్మూర్: మహిళా సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందడానికి ఆస్కారం ఉంటుందని ఆర్మూర్ మెప్మా టీఎంసీ ఉదయశ్రీ సూచించారు. పట్టణంలోని కాలనీల్లో మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. అనంతరం మహిళలతో సమావేశాలు నిర్వహించి ప్రతి వార్డులో మహిళలు సంఘాల్లో సభ్యత్వం తీసుకొనే విధంగా అవగాహన కల్పించారు. సమావేశాల్లో మెప్మా సీవో రాజలింగం, ఆర్పీలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై వినయ్

నవీపేట: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ వారు రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎస్సై వినయ్ మండల కేంద్రంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ పండరి, డి రాకేశ్, అంగడి దేవేందర్, నర్సారెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

శివాలయ సుందరీకరణ పనులు ప్రారంభం


ఆలయంలో పనులు చేపడుతున్న శిల్ప కళాకారులు

రుద్రూర్: మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సుందరీకరణ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. కాకతీయుల కాలంలో నిర్మించిన ఈ ఆలయం పూర్తి రాతి కట్టడంతో ఉంది. రుద్రమ దేవి హయాంలో ఆలయాన్ని నిర్మించారు. దీంతో గ్రామాన్ని రుద్రూర్‌గా పిలుస్తారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో నాలుగు వైపులా రాతి కట్టడంతో ఎత్తైన బురుజులు ఉండేవి. కాల క్రమేణ రెండు మాత్రమే మిగిలాయి. గ్రామంలో రాతితో నిర్మించిన కోట ఉంది. పదేళ్ల క్రితం వరకు ఈ కోటలోకి వెళ్లడానికి దారి ఉండేది. పురాతన కట్టడాలను పాలకులు నిర్లక్ష్యం చేయడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. చివరి దశలో ఈ కోటను పింగళి వంశీయులు పరిపాలించినట్లు సమాచారం. ఆలయానికి ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పండుగల నేపథ్యంలో సున్నం వేయించడంతో రాతి కట్టడం రూపురేఖలు మారిపోయాయి. ఆలయానికి పూర్వ వైభవం తీసుకురావాలని గత మూడేళ్లుగా ఆలయ కమిటీ సభ్యులు యత్నిస్తున్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన శిల్ప కళాకారులు ఆలయానికి చేరుకుని గత మూడు రోజులుగా సుందరీకరణ పనుల్లో నిమగ్నమయ్యారు.

ఘనంగా మాత రమాబాయి జయంతి


ఆర్మూర్‌లో రమాబాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సామాజిక సంఘాల నేతలు

ఆర్మూర్: ఆర్మూర్ పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ సతీమణి రమాబాయి 127వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఛత్రపతి మహారాజ్, ప్రబోధన్కర్ ఠాక్రే, అంబేడ్కర్ లాంటి మహనీయుల మధ్య ఉద్యమ చర్చలకు ఊతం ఇవ్వడంతో పాటు వారికి సహాయం అందించిన ఘనత మాత రమాబాయి సొంతమని సామాజిక సంఘాల నాయకులు అంగరి ప్రవీణ్, పింజ అశోక్ కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు కల్పన కదం, పరిమిత పవార్, శిల్పా పవార్, అనురాధ, పద్మిని, రాజు జాదవ్, వికాస్ పవార్, ఇత్వార్‌పేట్ లింగన్న, కొక్కెర భూమన్న మాదిగ, అర్గుల సురేశ్, మూలనివాసి మాలజీ తదితరులు పాల్గొన్నారు.


వేల్పూర్ మండలం రామన్నపేటలో..

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్‌లో అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు రమాబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చమార్, సుమన్, విశ్వనాథ్, అనిల్, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల ‘పొలం బాట’


రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ డీఈఈ రమేశ్, ఏడీ నగేశ్ కుమార్, ఏఈ బుజ్జిబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	భవాని వార్డ్-1997(తెలుగు)-12.30; సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 3.10 9.00; ఒక పథకం ప్రకారం(తెలుగు)-6.10
స్క్రీన్-2 –	సంక్రాంతికి వస్తున్నాం – 10.00, 1.00, 4.00, 7.00, 10.00
స్క్రీన్-3–	పట్టుదల (తెలుగు) –10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-4	తండేల్(తెలుగు) – 10.00, 1.05, 4.10, 7.15, 10.20

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	తండేల్(తెలుగు)–11.00 1.45 4.40 7.35 10.30
స్క్రీన్-2	సంక్రాంతికి వస్తున్నాం – 1.30, 7.30
స్క్రీన్-3	పట్టుదల(తెలుగు)–11.00, 1.40, 4.30, 7.20, 10.10

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం – 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	పట్టుదల (తెలుగు) – 10.05 1.15 4.25 7.35 10.45
స్క్రీన్-3	స్కై ఫోర్స్ (హిందీ) – 10.15; డాకు మహారాజ్ – 1.00, 7.20; దేవా (హిందీ) – 4.05, 10.25
స్క్రీన్ -4	దేవా (హిందీ) – 10.00, 7.10; స్కై ఫోర్స్ (హిందీ) – 1.15, 10.25; మదగజరాజ (తెలుగు) – 4.00
లలితామహల్	తండేల్(తెలుగు)–11.00, 2.00, 6.00, 10.00
దేవి	పట్టుదల (తెలుగు) – 11.00, 2.00, 6.00, 10.00
నటరాజ్	బాదాస్స్ రవికుమార్(హిందీ)–11.00, 2.00, 6.00, 10.00
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం – 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	86,700	వెండి(కిలో)	99,000
22 క్యారెట్స్	80,012	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

ఆధ్యాత్మికం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం



రెంజల్: మండలంలోని కిసాన్‌తండా గ్రామంలో శుక్రవారం భవానిమాత సహిత, గురు సేవాలాల్ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. మూడు రోజులుగా నూతనంగా నిర్మించిన ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను నిర్వహిస్తున్నారు. చివరి రోజైన శుక్రవారం ధ్వజ స్తంభ, విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన, అన్నదానం, పూర్ణాహుతి, అగ్నిపూజ, బలి ప్రదానం, మహాకుంభస్థాపన, జలాధివాసం, గణపతి ఆరాధన బుత్విక పూజ, హోమం కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లాలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ఆలయ పూజారులతో పాటు అన్నదాత అశోక్‌ను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



ఎడపల్లి: మండలంలోని జానకంపేట శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు శుక్రవారం కొనసాగింది. ఆలయంలో ఉదయం అధ్యయన ఉత్సవంతో పాటు ద్రావిడ ప్రభంజన పారాయణం చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



వర్ని: మండలంలోని కునిపూర్ గ్రామంలో ఈనెల 8, 9, 10వ తేదీల్లో మూడు రోజుల పాటు నూతనంగా నిర్మించిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆలయ ప్రారంభోత్సవానికి హంపి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి, మంగి రాములు మహరాజ్, పిట్ల కృష్ణ మహరాజ్ పూజా కార్యక్రమాలకు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

10 నుంచి ఆలయ ఉత్సవాలు

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ద్రోణగిరి గుట్టపై టున్న శివ శ్రీనివాసుని ఉత్సవాలు ఈ నెల 10 నుంచి నిర్వహించనున్నట్లు వీడీసీ అధ్యక్షుడు సిద్ద రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 10 నుంచి మూడు రోజుల పాటు ఉత్సవాలు కొనసాగుతాయని అన్నారు. 10న దేవత ఆహ్వానం, నవగ్రహ పూజ, యజ్ఞం, 11న కలశ స్థాపన, సుదర్శన యాగం, 12న స్వామి వారి కల్యాణం, అన్నదానం ఉంటుందన్నారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.